సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
గురువారం 10, అక్టోబర్ 2024 8 పేజీలు




## జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధపూజ

పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



# బిజెపి నేతలకు మావోయిస్టుల హెచ్చరిక

- పార్టీకి రాజీనామా చేయాలని హుకుం
- మద్దేడు ఏరియా కమిటీ పేరుతో లేఖ
- కమలం పార్టీ నేతల్లో ఆందోళన

చర్ల/ఛత్తీస్గఢ్, సూర్య (మేజర్ న్యూస్)- ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టుల లేఖ బిజెపి నేతలను కలవరానికి గురిచేస్తుంది. భూపాలపట్నం కు చెందిన ఇద్దరు భాజపా నేతలను పార్టీకి రాజీనామా చేయాలంటూ మద్దేడు ఏరియా కమిటీ కార్యదర్శి బుచ్చన్న పేరుతో వెలువడిన లేఖ ఆ రాష్ట్రంలోని అధికార పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. బిజెపి భూపాలపట్నం మండలాధ్యక్షుడు యాలం వెంకటేశ్వర్లు, యువమోర్చా నాయకుడు బిలాల్ ఖాన్ లు గ్రామాల్లో పార్టీ బలోపేతానికి పని చేస్తున్నారని, ఆశ్రమ పాఠశాలల వసతి గృహాలకు వెళ్లి 20 వేల నుండి 30 వేల రూపాయలు డిమాండ్ చేస్తూ డబ్బులు ఇవ్వని వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.







# అంకురలో అధునాతన వైద్య సౌకర్యాలు

- నూతన అంకుర హాస్పటల్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రజల ముందుకు
- 120 పడకలతో తల్లి పిల్లలకు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు
- ఖమ్మం గుమ్మం లో వెలసిన అంకుర నూతన హాస్పిటల్
- మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): అత్యుత్తమ, అధునాతన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందించేందుకు నూతన హంగులతో రూపు దిద్దుకున్న అంకుర ఆసుపత్రి ప్రజల ముందుకు వచ్చిందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల ఖనాగేశ్వరరావు ,రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని గొరిల్లా పార్క్ , సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన అంకుర హాస్పటల్‌ను బుధవారం రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిలు అట్టహాసంగా ప్రారంభించారు.

2లో

## ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లను టేకులపల్లి పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.టేకులపల్లి మండలంలోని ముర్రేడు వాగునుంచి ట్రాక్టర్లతో ఇసుక అక్రమంగా రాత్రివేళల్లో తరలిస్తుంటారు. విషయం తెలిసిన టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ ఆధ్వర్యంలో బుధవారం వాహన తనికీ నిర్వహించారు. వరుసగా ఇసుక లోడ్తో వస్తున్న ఆరు ట్రాక్టర్లను పట్టుకొని వాటిని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఆరు ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి



- ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసి బస్సు
- ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన భవాని మాలధారులు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామ సమీపం వద్ద ఆర్టీసి బస్సు ఆటో ఎదురుదురుగా ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. మృతులు ఇద్దరు పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన గుగులోతు మనోహర్ (20),బానోత్ సంతోష్ (24) వారిగా జూలూరుపాడు పోలీసులు గుర్తించారు. జూలూరుపాడు సర్కిల్ ఇది స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ ప్రమాదం జరిగిన ఘటనా స్థలాన్ని సందర్శించి స్థానికుల నుంచి ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకున్నారు.

2వ పేజీలో...

## కోట వారి కోటలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులే







కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) : పట్టుదల ఉంటేసాధించనది ఏమిలేదని ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన ముగ్గురన్నదమ్ములు నిరూపించారు.మండలంలోని కొత్తకాచారం గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడాని కోట వారి కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములు ప్రభుత్వ నౌకరీలు సాదించటంతో గ్రామస్తులు,బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2లో..

# అపస్మారక స్థితిలో దొరికిన జాతీయ పక్షి నెమలి

### -జాతీయ పక్షిని కాపాడి అడవిలో వదిలిన ఫారెస్ట్ అధికారులు
### - అటవీ జంతువులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
### -ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-**
జాతీయ పక్షి నెమలి అపస్మారక స్థితిలో గ్రామస్తులకు దొరికిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల పరిధిలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ ఫారెస్ట్ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని గుర్రాయి గూడెం గ్రామంలో కొంత మంది రైతులు వ్యవసాయ పొలానికి పురుగుమందులు పిచికారి చేయగా పొలంలో ఉన్న పురుగులు చనిపోయాయి. ఆ పురుగులు తినేందుకు పక్కనే ఉన్న ఫారెస్ట్ అటవీ ప్రాంతం నుంచి వచ్చిన జాతీయ పక్షి (నెమలి) చనిపోయిన పురుగులను తిని అది కూడా అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. మంగళవారం అదే గ్రామానికి చెందిన రైతులు చీదర ప్రసాద్, చీమ నరసింహారావు, మంగళవారం రాత్రి పొలాన్ని పరిశీలించడానికి వెళ్లగా అక్కడ నెమలి అపస్మారక స్థితిలో పడి ఉంది. వెంటనే ఆ నెమలి ని ఇంటికి తీసుకువచ్చి తమకు సమాచారం అందించారు. వెంటనే బీట్ ఆఫీసర్ జాన్, ప్రదీప్ ను పంపించి నెమలిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి సురక్షితంగా అడవిలో వదిలిపెట్టడం జరిగిందన్నారు. అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లోకి నిత్యం అడవి జంతువులు వస్తుంటాయని వాటికి ప్రాణహాన్ని కలిగించకుండా సురక్షితంగా మళ్లీ అడవిలోకి వెళ్లే విధంగా రైతులు ప్రయత్నాలు చేయాలన్నారు. అడవి జంతువులను, అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జాతీయ పక్షిని కాపాడిన రైతులను ప్రత్యేకంగా అభినందించారు.

# సుకన్య సంయోజన పథకం ద్వారా బలహీన వర్గాలకు చేయూత

### - సిపిఎం పార్టీ మండల కమిటీ.



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తపాలా శాఖ ద్వారా బాలికల సంరక్షణ పథకం ఎస్ ఎస్ వై సుకన్య సంయోజన పథకం ద్వారా నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున అందజేసి పోస్టల్ శాఖలో ఖాతా ఓపెన్ చేయడానికి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, రిటైర్డ్ బారాజల కర్మాగార ఉద్యోగి ఎంవి నాగభూషణం, మల్లెలమడుగు మాజీ సర్పంచ్ స్వర్గం బాల నరసయ్య ముందుకు వచ్చారు. బలహీన వర్గాలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2015 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాలికల సంరక్షణ కోసం దృష్టిలో పెట్టుకుని నిరుపేదలకు ఉపయోగపడేలా సుకన్య సంయోజన పథకాన్ని దానిలో భాగంగా ఎం వి నాగభూషణం ఒకరికి రూ 1000లు చొప్పున 50 మందికి, మాజీ సర్పంచ్ స్వర్గం బాల నరసయ్య 20 మందికి జనవరి నెలాఖరు లోపు పేదలను గుర్తించి వారికి ఎకౌంటు ఓపెన్ చేయిస్తామని వారు తెలియజేశారు. మంగళవారం మొండికుంట తపాలా కార్యాలయంలో పదిమందికి పోస్టల్ ఖాతా ఓపెన్ చేయవించి రూ 10వేలను వారు అందజేశారు. పేదలను గుర్తించిఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు తల్లిదండ్రులు ఈ గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఉద్యోగులు శ్రీధర్, ఎంఓ, ప్రేమ కుమారీ, శ్రీలక్ష్మి బిపిఎంలు, పూజిత ఏబిపిఎం, స్థానికులు బండారు రవీందర్ రెడ్డి, బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ కు వెళ్లే వినియోగదారులు జాగ్రత్త

### - నడిచి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ మీటర్, మెయిన్, -
### మేనేజర్ కంప్లైంట్ చేసిన పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



**ఇల్లందు సూర్య (మెజర్ న్యూస్)-**
స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) లోనికి వెళ్లే దారిలో విద్యుత్తు మీటర్, మైన్ ప్రమాదకరంగా ఉన్నాయి. ఒకవేళ ఎవరైనా ఆదమరిచి వెళ్లినట్లయితే వైర్లు తగిలి ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవేళ వర్షం పడే సమయంలోనైతే మీటర్ పై నీళ్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఈ సందు గుండా నడిచి వెళ్లే వినియోగదారులు అరచేతిలో ప్రాణాలు పట్టుకుని నడచి వెళ్లవలసిన పరిస్థితి ఉంది. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ ని అడగగా మీటర్ ను వేరే చోటుకు మార్చమని విద్యుత్ శాఖ అధికారులకు లేఖ రాసి ఏడాది గడిచిన ఇంతవరకు పట్టించుకోవడంలేదని అన్నారు.ఈ సందు గుండా నడిచి వెళ్లే వినియోగదారులకు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనగా ఉందని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మీటర్ ను అక్కడ నుండి వేరే చోట అమర్చితే జరగబోయే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చునని వినియోగదారులు వాపోతున్నారు.

# చెగువేరా ఉద్యమ స్ఫూర్తి నేటితరానికి ఆదర్శం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
### - సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేగువేరా వర్ధంతి



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -**
చెగువేరా ఉద్యమ స్ఫూర్తి నేటితరం నాయకులకు, కార్యకర్తలకు స్ఫూర్తి అని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. విప్లవవీరుడు చేగువేరా 57వ వర్ధంతిని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ సామ్రాజ్యవాదం ప్రపంచానికి శత్రువు అని, దోపిడి లేని వ్యవస్థ రావాలని దానికి సాయుధ పోరాటమే మార్గమని విశ్వసించి స్వతంత్ర్య కాంక్ష నెరవేర్చుకున్న వ్యక్తి చెగువేరా అని కొనియాడారు. పోరాటానికి, చావుకు సరిహద్దు లేదని ఎప్పుడు మరణం సమీపించినా స్వాగతం పలుకుతామని చెప్పిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. బానిస సంకెళ్లలో మగ్గుతున్న అనేక దేశాల్లో ప్రజలను సమీకరించి ఉద్యమాలను నాయకత్వం వహించారని, అనేక దేశాలకు స్వాతంత్ర్యం సాధించిపెట్టదన్నారు. ఆయన చూపిన బాటలోనే యువత నడిచి దేశం గర్వపడేలా ప్రజా ఉద్యమాలలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎఫ్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, నాయకులు, ఖయూమ్, యాకూబ్ పాషా, రసూల్, కొచ్చెర్ల జోసెఫ్, పుట్టి భాగ్యలక్ష్మి, అంకుస్, కిశోర్, సోమయ్య, బాజాజు రవి, కారం రమేష్, సుదర్శన్, వంశీ, ఖాసీం, ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో బతుకమ్మ సంబరాలు

### - పాల్గొన్న ఎమ్మెల్యే జారే.. మంత్రి పొంగిలేటి సతీమణి. మాధురి రెడ్డి..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**
మండల పరిధిలోని ముష్టిబండ వడ్లగూడెం గ్రామాల మార్గ మధ్య లో ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి అశ్వరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ సతీ సమేతంగా విచ్చేసి ఆలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి రెడ్డి ఆలయంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలలో పాల్గొని కోలాట నృత్యాలను తిలకించారు.

అనంతరం బతుకమ్మలను ఎత్తుకొని సందడి చేశారు. ఈ దిశలోనే శాసనసభ్యులు జారే ఆదినారాయణ బతుకమ్మ నృత్యాలు చేస్తున్న మహిళలతో కదం కలిపి హుషారుగా వారితోపాటు నృత్యాలు చేశారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రధాన బాధ్యులు రావు గంగాధరరావు దంపతులు ఎమ్మెల్యే దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, పగడాల రాంబాబు, పర్వతనేని ప్రసాద్, యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, సాయిల నరసింహారావు,రొయ్యల కుమార్,రావు పండు బాబు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ పహాడ్ విజయదుర్గ ఆలయంలో ఎమ్మెల్యే జారె ప్రత్యేక పూజలు

**–భవాని మాలదారులకు అన్న ప్రసాదములు ఏర్పాటు చేసిన గారపాటి దంపతులు...**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –**
ప్రతి సంవత్సరం గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ పాడు విజయదుర్గ ఆలయంలో బుధవారం అమ్మవారు సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఏడవ రోజు జరుగుతున్న విజయదశమి ఉత్సవాలలో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదములను స్వీకరించారు. ఈ సందర్భంగా గారపాటి అనురాధా దేవి నేటి పవిత్రతను ఉద్దేశించి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల మూలా నక్షత్రానికి ప్రత్యేకత ఉందన్నారు. చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో దర్శనమిచ్చే రోజు ఎవరైతే భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహిస్తారు. వారికి అపారమైన జ్ఞాన సంపద కలుగుతుందని నేడు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొనటం శుభ సూచకంగా అనురాధ దేవి వర్ణించారు. ఋగ్వేదం, దేవీ భాగవతం, బ్రహ్మవైవర్త పురాణం, పద్మ పురాణంలో సరస్వతీ దేవి గురించి పలు కథలు ఉన్నాయన్నారు. సృష్టి కార్యములకు తనకు తోడుగా ఉండేందుకు బ్రహ్మదేవుడు సరస్వతిని సృష్టించాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే ఆదిపరాశక్తి అయిదు రూపాలలో సరస్వతి ఒకరని సరస్వతి అమ్మవారిని పూజిస్తే వాక్చాతుర్యం బుద్ధి వివేకం విద్యా కళలు, విజ్ఞానం సిద్ధిస్తాయని తెలిపారు. ఇటువంటి పవిత్రమైన రోజు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొనటం శుభప్రదం అని అన్నారు. ఈ దిశలోనే పాల్గొన్న భవాని మాలదారులకు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు కేతిముక్కల పవన్ శర్మ,సింహాద్రి నాగేశ్వరరావు, మారుతి,శశికిరణ్, రామ్మూర్తి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవి అలంకారణలో అమ్మవారు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
దసరా పండగను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో మండపాలను ఏర్పాటు చేసి దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ రోడ్ భవాని నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారు బుధవారం సరస్వతీదేవి (విద్యాదేవి) అవతారంలో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, నిర్వహించి పిల్లలకు అక్షరాభ్యాసం జరిపించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మాట్లాడుతూ భవానీ నగర్లో దసరా పండుగను పురస్కరించుకొని గత 11 సంవత్సరాల నుండి మండపాన్ని ఏర్పాటు చేసి దేవీ నవరాత్రులు జరిపిస్తున్నామన్నారు. శనివారం మండపంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# క్రీడాకారులను ప్రోత్సహించాలి..

**–కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వేముల నరేష్ బాబు**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)–**
యువకులు క్రికెట్ పట్ల ఎక్కువ మక్కువ చూపుతు న్నారని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు వేముల నరేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని జానకిపురం పంచాయతీ గ్రామంలో ఇటీవల చనిపోయిన గోపాల కృష్ణ జ్ఞాపకార్థం జేపీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ను కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. రెండు రోజులపాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన మొదటి విజేతలకు రూ 12 వేలు , రెండవ బహుమతి రూ 8 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. అశ్వంవుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశానుసారం మండలంలోని యువతకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ, వారిని విద్యా, క్రీడ రంగాలలో ప్రోత్సహించడానికి కృషి చేస్తానని తెలిపారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచడానికి జానకిపురం గ్రామంలో వేదికను ఏర్పాటు చేయడానికి సహకరిస్తున్న యువజన నాయకుడు నరేష్ బాబుకు టోర్నమెంట్ నిర్వహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడి అలరించారు.

# పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

**– కులమతాలకతీతంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం**
**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –**
ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రతి పండుగను ఐక్యమతానికి వేదికలుగా నిలవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామరావం ప్రాంతంలోని 10, 11 వార్డుల పరిధి లోని నెహ్రు బస్తి, లక్ష్మీటాకీస్ ఏరియా, వన్నందాస్ గడ్డ ఏరియాల్లో ఉత్సవకమిటీలు ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి నవరాత్రి మంటపాలను సందర్శించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ భావితరాలు వాటి ప్రభుఖ్యత చాటడం మంచి పరిణామమన్నారు. యువత నేడు భక్తి మార్గంలో నడుస్తున్నారని, వినాయక చవితి, దేవీ నవరాత్రి ఉత్సవాలు యువత ముందుండి నడిపించడం వల్ల ప్రజల్లో ఐక్యమత్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు భూక్య శ్రీనివాస్, పదో వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ, సిపిఐ నాయకులు గుత్తుల శ్రీనివాస్, సూరిమేని జనార్ధన్, గూగులోత్ శంకర్ ,బానోతు శ్రీనివాస్, భూక్య మహేష్, ధరావత్ రమేష్, నాయకులు దిలీప్, దిలీప్ గుప్తా, కాంద్రేగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలి

**–ఐఎఫ్టియు జిల్లా రాష్ట్ర నేతలు**



**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)–**
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రభుత్వం మెరుగు పరచాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న భవణ నిర్మాణ కార్మికులందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలని,సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా ప్రభుత్వమే సక్రమంగా అమలు చేయాలని,పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ 10లక్షలు, సహజ మరణానికి రూ 5లక్షలు, వివాహ కానుక రూ 1లక్ష , ప్రసవించిన వారికి రూ 50వేలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు . 60 సంవత్సరాల వయసు దాటిన కార్మికులకు పెన్షన్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల నరసింహారావు, నాయకులు కొప్పుల నరసింహారావు,ఎన్.భాస్కర్,వానపాకుల లాలయ్య,బానోత్ చంధ్యా,వి .కృష్ణ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎనగంటి రమేష్ పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెంఅర్బన్,సూర్య(మేజర్ న్యూస్) –**
అమ్మవారి దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీ, రామవరంలోని 9,11 వార్డుల్లో అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమములో పాల్గొని వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ట్రాఫిక్ ఎస్సై నరేష్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, జానీపాష, సిపిఐ నాయకులు గుత్తుల శ్రీనివాస్, హరిసింగ్, సత్తిరాజు, రాజ్ కుమార్, శివ, నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబురాలు, ఫ్యామిలీ డే వేడుకలను విజయవంతం చేయాలి- జి. యం




**ఇల్లెందు సూర్య (మేజర్ న్యూస్)–**
సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని జి.యం జాన్ ఆనంద్ పేర్కొన్నారు. సింగరేణి పాఠశాల మైదానం, జెకే కాలనీలో నేటి సాయంత్రం 6 గంటల నుండి బతుకమ్మ సంబరాలు, ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఉత్తమ బతుకమ్మ విజేతలకు బహుమతి ప్రధానం చేయబడునని, కావున సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రాంత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని జాన్ ఆనంద్ కోరారు.

# సరస్వతీ దేవి పూజలో పాల్గొన్న తహసిల్దార్ ఉషా శారద



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో శ్రీ విజయ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లోజరుగుతున్న దేవి శరన్న నవరాత్రులు ఏడవ రోజు బుధవారం జరిగిన సరస్వతి పూజ కార్యక్రమాల్లో ఎర్రుపాలెం తాసిల్దార్ మన్నే ఉషా శారద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చ కులు వేదాంతం రాధాకృష్ణమా చార్యులు సరస్వతిదేవి అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు,సహస్ర పుష్పార్చన, నీరాజనం, ఉదయం 9 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమ పూజ,కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు.సరస్వతి దేవి అవతారం కావటంతో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వ హించారు.ఈ సందర్భంగా బాల,బాలికలకు భగవద్గీత శ్లోకాల పోటీ,మహా భారతం,రామాయణం క్విజ్ పోటీలను శ్రీ దుర్గాదేవి దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించారు. భగవద్గీత శ్లోకాల పోటీలో ప్రథమ బహుమతి రాజ్య లక్ష్మి, ద్వితీయ బహుమతిని ప్రియదర్శిని, క్విజ్ పోటీల్లో శ్రీ భాస్కర స్కూల్ విద్యార్థులు ప్రథమ,ద్వితీయ బహుమతిని కైవసం చేసు కున్నారు.వీరికి తాశీల్దార్ మన్నే ఉషా శారద చేతుల మీదుగా బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయ తులగా తెలుగు పండిట్ శీలం నాగభూషణ్ రెడ్డి వ్యవహరించారు. విద్యార్థులకు పెన్స్, బుక్స్ అందజేశారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీసభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలను 7 వ రోజు పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వ హించారు. పెనుబల్లి రామాలయం, వియ్యం బంజర హనుమాన్ నగర్, సోమ్లా నాయక్ తండా ల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలలో దుర్గాదేవి సరస్వతి దేవి అమ్మవారు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు చదువులలో రాణించాలని సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవి సన్నిధిలో కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులు వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చి కోలాటం, భక్తి గేయాలకు ఆడి పాడి సందడి చేశారు.

## 56వ డివిజన్‌లో చూడ ముచ్చటగా వెన్న ముద్దుల బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో 8వ రోజు వెన్న ముద్దుల బతుకమ్మ వేడుకలను చూడ ముచ్చటగా జరుపుకున్నారు . మహిళలు , చిన్నారులు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఉత్సాహంగా నిర్వహించారు . ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళకు నిర్వాహకులు పసుపు కుంకుమలు అందజేశారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో మహిళలు , కాలనీ పెద్దలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** నూతన వధూవరులను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువాళ్ల దుర్గ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు ఆశీర్వదించారు.మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుగులోత్ లచ్చిరాం నాయక్, భద్రమ్మ దంపతుల కుమారుడు గోవర్ధన్, మంజుల వివాహానికి బుధవారం ఆయన హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి పిల్లాపాపలతో అన్యోన్యంగా ఉండాలని దీవెనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి,నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, వీరు నాయక్,తాళ్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడీ లైట్లు వితరణ

### -నిర్విరామంగా కొనసాగుతున్న భాగం సేవా పౌండేషన్ కార్యక్రమాలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, యువ ఎన్ఆర్ఐ భాగం రాకేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మండలంలో నిర్విరామంగా కొనసాగుతున్నాయి. బుధవారం మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో కెవిఎం బజారు లోని ప్రజలు రాత్రి వేళల్లో వీధిలైటు లేక చీకట్లో పడుతున్న ఇబ్బందులను గ్రామస్తులు భాగం రాకేష్ దృష్టికి తీసుకు రావడంతో ప్రజల సమస్యలను పరిష్కార మార్గం చూపే విధంగా ఐదు ఎల్ఈడి లైట్లను భాగం రాకేష్ వితరణగా అందించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ సమస్యగా భావించి ఎల్ఈడి లైట్లను అందజేసిన భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవా ఫౌండేషన్ గత రెండేళ్ల క్రితం కూడా ఆళ్ళపాడు, బోనకల్, గోవిందాపురం ఎల్ గ్రామాలలో ఎల్ఈడి లైట్లను వితరణగా అందించిన విషయం విధితమే. నిరంతరం ప్రజలకు భాగం ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మంద లక్ష్మయ్య, మద్రి అప్పయ్య, మరీదు సైదులు, వెంకయ్య ,గుడిద రామారావు ,మంద గోపి,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దేవీనవరాత్రి ఉత్సవాలు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల కేంద్రం లోని శ్రీ ఉత్తరేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి కొడవటిగంటి శివయ్య పూజా కార్యక్రమాలు చేపట్టారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు దేవాలయం కు చేరుకున్నారు.అమ్మ వారిని సరస్వతి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సరస్వతి అవతారం సందర్భంగా ఆలయ అర్చకులు అక్షరాభ్యాస కార్యక్రమం ను నిర్వహించారు.వేల్పుల గాయత్రి అనే విద్యార్థిని భరత న్యాటం చేశారు.ఈ కార్యక్రమంలో పూజారులు శివయ్య,హరిప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంవైభవంగా నిర్వహిస్తున్నారు.భక్తులు భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పారుపల్లి వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** పి ఆర్ టి యు 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఖమ్మం అర్బన్ మండలం నుండి ఎం.పి.పి.ఎస్ దానవాయి గూడెం పాఠశాలలో పని చేస్తున్న పారుపల్లి వెంకటేశ్వరావు ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 3వసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక పట్ల పి ఆర్ టి యు ఖమ్మం అర్బన్ మండల శాఖ తరపున గుడిపూడి శ్రీనివాసరావు అధ్యక్షుడు బి రవికిరణ్ప్రధాన కార్యదర్శి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను మరియు డిఏ లను వెంటనే మంజూరు చేయాలని కోరారు.

## ట్రాక్టర్ ని ఢీకొట్టిన కంటైనర్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండలంలో కొత్తలంక పల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాటర్ ట్యాంకర్ తో ఉన్న ట్రాక్టర్ ధ్వంసం అయ్యింది. కొత్త లంకపల్లి డివైడర్ల మధ్య మొక్కలకు మీరు పట్టిస్తున్న ట్యాంకర్ ను హైదరాబాదు నుండి శ్రీకాకుళం వెళ్తున్న కంటైనర్ ను బలంగా ఢీకొట్టడంతో వాటర్ ట్యాంకర్, ట్రాక్టర్ ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలవగా కిష్టారంలో ఆసుపత్రికి తరరలించారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ పసుమర్తి చంద్రరావు భాగం నీరజాదేవి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 9 :** కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీ లో గల ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్ళే రాష్ట్రీయ రహదారి ప్రక్కన ఉన్న మారెమ్మ తల్లి అమ్మవారి సన్నిది నందు దేవి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏర్పాటు చేసినటు వంటి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి అమ్మవారు దేవాలయమును సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వాటికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి లకు శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,భక్తులు అదిక పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం



**కల్లూరు ఆర్గాన్ న్యూస్ అక్టోబర్ 9 :** అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్య ంలో మధిర రోడ్ లో గల నాగుబండి శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన భవనంలో అయ్య ప్ప అన్నదాన కార్యక్రమాన్ని ప్రాంభిం చారు ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచారసభ (ఏబీఏపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ కల్లూరు బ్రాంచ్ అధ్యక్షులు లంకా అప్పలనాయుడు అయ్యప్ప భక్తులు ఎం వేణు వెంకటేశ్వరరావు గౌరవ కిషోర్ భరత్ జల్లా శ్రీనివాసరావు మాధవరావు పోట్రు కిరణ్ దోపగుంట్ల సురేష్ సొంగల రాంబాబు సాగర్ శ్రీకృష్ణ దేవరపల్లి మురళీ పాల్గొన్నారు గురు స్వామి రాధాకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా ప్రారంభించారు.

## భవాని నిలయం గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గున్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని కిష్టారం జే వి ఆర్ ఓ సీ లో శ్రీ భవాని నిలయం గుడి లో దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నవరాత్రులు పూజా లో పాల్గొని , అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పి ఓ సింగరేణి ఉద్యోగులు, లారీ యూనియన్ సంఘం, ఐ టి యు సి నాయకులు,సత్తుపల్లి మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్‌కు ప్రణాళికలు రూపొందించాలి....

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-ఒకటవ డివిజన్ లో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్ కు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పర్యటించి ఒకటవ డివిజన్ టి.ఎన్.జి.ఓస్. కాలనీలో టి.యు.ఎఫ్.ఐ .డి.సి. నిధులు ఒక కోటి 15 లక్షల రూపాయలతో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు లతో కలిసి శంకుస్థాపన చేశారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రణాళికలు, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ప్రణాళికలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు సంబంధిత అంశాల వివరాలను మంత్రి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ వద్ద ఒకే చోట పెద్ద ఎత్తున చెత్త డంప్ చేయడం వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, చెత్తను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని అన్నా రు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరు సేకరణపై మున్సిపల్ సిబ్బందికి శిక్షణ అందించాలని, ప్రజలలో కూడా అవగాహన కల్పించాలని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద వేసిన చెత్త డిస్పోజ్ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లకు కూడా రోడ్డు సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఒకటవ డివిజన్ లో డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్, అంతర్గత రోడ్లకు ప్రభుత్వం కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో కూడిన రోడ్లు, అగ్రిమెంట్ సమయంలోగా వేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, ఖమ్మం ఆర్డీఓ గణేష్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సూచనలు చేస్తూ పురుగుమందులు అమ్మాలి

**- రైతులకు డీలర్లు మందులు ఎమ్మార్పీ ధరకే అమ్మాలి**

**-కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు.బి.సరిత**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలో వ్యవసాయ అధికారుల సమక్షంలో ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్ల సమావేశము కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు.బి. సరిత సమక్షంలో నిర్వహించడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ... విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఎంఆర్పి ధరలకు మించి అమ్మ వద్దని డీలర్లకు సూచించారు. రైతులకు పురుగు మందులు,కలుపు మందులు అమ్మేటప్పుడు తగిన సూచనలు చేసి అమ్మాలని తెలియజేశారు. విత్తనాలు అది కృత కంపెనీ మాత్రమే అమ్మాలని, విత్తనాల్లో ఎటువంటి సమస్యలు లేనివి అమ్మాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేశబోయిన అరుణ కుమారి,మండలంలోని ఎరువుల మందుల డీలర్లు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ చైర్మన్‌ను కలిసిన నాయకులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను నేలకొండపల్లి మండలం కు చెందిన నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. హైద్రాబాద్ లోని తన చాంబర్ లో కలిసి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు... ప్రభుత్వం అందించే మత్స్య శాఖ నుంచి అందించే పధకాలను నేలకొండపల్లి కి అధిక ప్రాధాన్యత ను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,బీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, నాయకులు యడవల్లి నాగరాజు పాల్గొన్నారు.

## అన్నిధానాలకన్న అన్నదానం మిన్న..కోసూరి

**-దుర్గాదేవి మండపం వద్ద ప్రత్యేక పూజలు**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** పరబ్రహ్మ స్వరూపమైన అన్నదానం అన్నిటికన్నా గొప్పదని ఆత్మకమిటి చైర్మన్ కోసూరి.శ్రీనివాసరావు అన్నారు. మం డలంలోని రాజ్యతండా గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గమ్మ మండపం వద్ద శరన్నవరాత్రులు పురస్కరించుకొని అమ్మవారిపేరిట భక్తిశ్రద్ధలతో భవాని మాలలు ధరించిన భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ మూడ్.సిద్ధు,తాజా మాజీ సర్పంచ్ మూడ్.సురేష్ ,మాలదారణ ధరించిన భక్తులు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన మహా అన్నదానకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోసూరి.శ్రీను,దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాలిబ్ ఫాషా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అమ్మ వారి సన్నిధిలో ప్రత్యేకపూజలు పాల్గొని ఆతల్లి ఆశీసులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకన్న,బాణోత్. నాగేశ్వరావు,వెంకన్న,గుగులోతు. రమణ,గీత,సుజాత,భానోతు. భద్ర,తేజవత్. బుజ్జి,గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్కదారిపై విచారణ పూర్తి

**-దోషులపై చర్యలు.. రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు..**
**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్కదారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత రబీ, ఖరీఫ్ కు సంబంధించి రైతుల నుండి ధాన్య సేకరణ చేసిన పిదప ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, కస్టమ్ మిల్లింగ్ రైస్ ను తిరిగి ఇచ్చుటకు గాను జిల్లాలోని రైస్ మిల్లులకు వాటి వాటి సామర్థ్యం మేరకు ధాన్యం కేటాయింపులు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇట్టి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, తిరిగి ప్రజావసరాల నిమిత్తం బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉందని అదనపు కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏ మిల్లర్ వద్ద ఎంత ధాన్యం ఉంది, కస్టమ్ మిల్లింగ్ రైస్ కి ఎంత ధాన్యం ఇచ్చారు, ఇంకా ఎంత రావాల్సి ఉంది వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖ అధికారులపై వుందని అదనపు కలెక్టర్ తెలిపారు.గత నెల 24న చేపట్టిన తనిఖీల్లో కొన్ని మిల్లుల్లో కేటాయించిన ధాన్యం నిల్వలు లేనట్లుగా గుర్తించి, ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మిల్లులకు సంబంధించి సిఎంఆర్ రైస్ అందజేత, ధాన్యం నిల్వలపై పౌరసరఫరాల సంస్థ విచారణ జరపగా, అధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విచారణ పూర్తిచేసి విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు.చట్ట ప్రకారం బాధ్యులపై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. సిఎంఆర్ ప్రక్కదారి పట్టించిన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం, విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపర చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-అక్టోబర్ 11న ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**
**-ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలలో గురుకుల సముదాయ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో జరిగే ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల సముదాయాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద , ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి రఘునాదపాలెం మండలం జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాలను కలెక్టర్ పరిశీలించి, మంత్రుల పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా తొలి విడతలో జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మాణా లకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద , ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద, మధిర నియోజకవర్గం సంబంధించి బోనకల్ మండలం లక్ష్మీపురంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాలు నిర్మిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో మంజూరైన సమీకృత గురుకు లాలకు డిప్యూటీ ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కె టింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరై శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 11న ఉదయం 9 గంటలకు పాలేరు నియోజకవర్గం, 11 గంటలకు మధిర నియోజకవర్గం, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నియోజకవర్గంలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలం, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక, పైలాన్ ఫోటో, వీడియోలతో అవగాహన ప్రదర్శన కోసం ఎల్ఈడీ ప్యానెల్ ఏర్పాటు, త్రాగునీరు సౌకర్యం, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పన వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు వున్నారు.

# విద్యా గుమ్మంగా ఖమ్మం జిల్లా

**-ఖమ్మం నగరంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం**
**-22 ఎకరాల విస్తీర్ణంలో స్కూల్ ఏర్పాటు**
**-ఈనెల 11న స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన**
**-అక్షయపాత్రకు భూమి ని గుర్తించాలి**
**-మసీదులకు నిధులు మంజూరు**
**-డంపింగ్ యార్డ్ సమస్యను సత్వరమే పరిష్కరించాలి**
**-శానిటేషన్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి**
**-కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం విడాలి**
**-ల్యాండ్ మైనింగ్, గంజాయి అక్రమాలను అరికట్టాలి సమావేశంలో కలెక్టర్, సీపీలకు మంత్రి తుమ్మల ఆదేశం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యా గుమ్మం ఖమ్మం జిల్లా అని, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని చదువుల కేంద్రంగా ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల దత్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ శంకుస్థాపనకు సర్వసిద్ధం చేయాలని ఆదేశించారు. 22ఎకరాలలో ....లక్షల వ్యయంతో స్కూల్ నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. తక్షణమే భూమిని గుర్తించి తగు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈనెల 11వ తేదీన స్కూల్ శంకుస్థాపనకు కార్యక్రమం నిర్వహించాలన్నారు.. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు అవసరమైన 22 భూమిని రఘునా థపాలెం మండలం జింకలతండా వద్ద గుర్తించినట్లు కలెక్టర్ మంత్రి వివరించారు. నియోజకవర్గంలోని 50 మసీద్‌లకు రూ.50 లక్షల నిధులు తక్షణమే కేటాయించాలన్నారు. అక్షయ పాత్రకు సంబంధించి త్వరితగతిన భూమిని గుర్తించా లన్నారు. అక్షయపాత్ర బాధ్యులతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. డంపింగ్ యార్డ్ సమస్యను అధిగమించేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. కెఎంసీలో శానిటేషన్ సమస్య లేకుండా చూడాలని తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అధికారులంతా హెడ్ క్వార్టర్స్‌లో ఉండాలన్నారు. కిందిస్థాయి సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి అధికారం యంత్రాంగం కృషి చేయాలన్నారు. జిల్లాలో మైనింగ్, గంజాయి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ సునీల్ దత్తుకు సూచించారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల రక్షణ మన కర్తవ్యం అన్నారు. ప్రజలను ఇబ్బందులు గురి చేసే వారిని వదిలిపెట్టి ప్రసక్తే లేదన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.

## పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో

# ఘనంగా బతుకమ్మ వేడుకలు









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన సతీమణి నిషిత శర్మ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు. పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకొచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ, కోలాటాలు ఆడి ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు,ఏసీపీలు రవి, సాంబరాజు, నర్సయ్య, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, ఏ ఓ అక్తరూనీసాబేగం,సిఐలు రాజీరెడ్డి, సతీష్, ఉదయ్ కుమార్, రమేష్, రాజు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ



- సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- ప్రకృతిని పూజించే పవిత్రమైన పండుగ బతుకమ్మ
- స్టేడియంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, అక్టోబర్ -09:** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతి పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఎనిమిదవ రోజు బుధవారం సాయంత్రం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో అట్టహాసంగా, ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని జిల్లా ప్రజలతో కలిసి మెలసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా నిర్వహించుకునే పండుగ అని అన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని వివిధ వర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. స్టేడియంలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు. ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ, డిఆర్డీవోసన్యాసయ్య,వివిధశాఖల అధికారులు,మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు







### పోలీస్ సురక్షా బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్ సూర్య( మేజర్ న్యూస్) :** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ రక్ష బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖలో పని చేసే మహిళా అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు ఈ బతుకమ్మ వేడుకకు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.పూలను పూజిస్తూ,ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ జరుపుకుంటారన్నారు.ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు.ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు.జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,కష్టాలను తొలగించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.సబ్ డివిజన్ల వారీగా అందమైన బతుకమ్మలతో సంబరాలను చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించే పోలీసు అధికారులు మరియు సిబ్బంది కుటుంబాలతో కలిసి నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు హాజరుకావడం ఆనందకరంగా ఉందని తెలిపారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఈ పూల పండగను ఎంతో అందంగా ఏర్పాటు చేసిన పోలీసు అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ మహిళలు,పిల్లలు తమ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవిందర్ రెడ్డి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలుకే

### పండుగల వేళ రద్దీగా ఉన్న ప్రాంతాల్లో జర భద్రం..

### లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సూచన






**కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్ న్యూస్)-** మద్యం సేవించి భారీ వాహనాలతో ప్రయాణం చేసే వారిపై పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఉంటుందని అలాంటి వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్ లారీ డ్రైవర్లకు సూచించారు. బుధవారం చుంచుపల్లి మండలం పరిధిలోని బైపాస్ రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా లారీ డ్రైవర్లకు అయన పలు సూచనలు చేసారు. కొత్తగూడెం పట్టణంలో పండుగల సందర్భంగా ప్రాంతాలన్నీ రద్దిగా మారాయని భారీ వాహనాలతో మద్యం సేవించి డ్రైవర్లు ఎవరన్నా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రజలకు ఆటంకం కలిగిస్తే తప్పకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని రద్దీ ఉన్న ప్రాంతాల్లో అతి జాగ్రత్తగా సురక్షితంగా వాహనాలు నడపాలని సూచిం చారు. పలు భారీ వాహనాల కాగితాలను పరిశీలిం చి జరిమానా విధించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణాల్లోకి భారీ వాహనాలను కేటాయించిన సమయంలో మాత్రమే అనుమతించబడుతుందని ఎవరైతే అనుమతి లేకుండా భారీ వాహనంతో రద్దీగా ప్రాంతాలకు వస్తారో వారిపై కచ్చితంగా నిఘా ఉంటుందని తెలిపారు.ఈ తనిఖీలలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపి ఆర్ఆర్ఆర్, ఐడిసి చైర్మన్ మువ్వా , నాగా సీతారాములు







**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి జిల్లా టీఎన్జీవోస్, జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, తదితర శాఖల మహిళా ఉద్యోగులు, తీరొక్క పూలతో పేర్చిన భారీ బతుకమ్మలతో కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్నారు. బతుకమ్మల చుట్టూ మహిళా ఉద్యోగులు చేరి బతుకమ్మ పాటలకు కోలాటం వేస్తూ నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు బతుకమ్మ పాటలను ఆలపించి ఉత్సహాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపి రఘు రాంరెడ్డి, కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్లో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బతుకమ్మ వేడుకలను నిర్వహించడం పట్ల ఆయా సంఘాల నాయకులకు అభినందనలు తెలియజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు తీసుకొచ్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, జిల్లాస్త్రీ, శిశు సంక్షేమ అధికారి వేల్పుల విజేత, కొత్తగూడెం సోసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, ఉద్యోగ సంఘాల బాధ్యులు సంగం వెంకటపుల్లయ్య, అమరనేని రామారావు, కంచర్ల సాయి భార్గవ్, పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ జిల్లా అధ్యక్షులు మల్లా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులకు రక్షణగా కాటమయ్య రక్ష కవచ్

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** కల్లు గీత కార్మికుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాటమయ్య రక్ష కవచ్ కిట్‌లు వారికి ఎంతో రక్షణగా ఉంటాయని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గీత కార్మికులు ఏర్పాటు చేసిన కాటమయ్య రక్ష కవచ్ కిట్‌లను బుధవారం పంపిణీ చేయడం జరిగింది. మండల కేంద్రం అశ్వారావుపేటలో బిసి వెల్ఫేర్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో స్థానిక గోగులబంధం తాటివనంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ క్రమంలో కిట్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గౌడన్నల శ్రేయస్సు కోసం వారు తాటిచెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాల బారిన పడకుండా కాపాడటం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ కిట్‌లను పంపిణీ చేస్తుందని అన్నారు. ఎంతో పటిష్టమైన కాటమయ్య రక్షక కవచ్ కిట్‌లను అశ్వారావుపేటతో పాటు దమ్మపేట మండలాలు చెందిన గీత కార్మిక సొసైటీ సభ్యులకు నేడు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కల్లుగీత కార్మికులు వారి సమస్యలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా అధికారులకు పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారిని ఇందిర, ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరరావు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు, ఆబ్కారీ శాఖ అధికారులు, అశ్వారావుపేట, దమ్మపేట మండలాల గీత కార్మిక సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ భాస్కర్ ను పరామర్శిస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రిషన్ జిల్లా అధ్యక్షులు

-ధర్నాసి



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 9 : మండల పరిధి లోని లింగాల గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వేము భాస్కర్ గత రెండు రోజుల క్రితం పాము కాటుకు గురయ్యాడు . వివరాలు ప్రకారం వరి పొలాలలోని వ్యవసాయ మోటర్ మరమ్మత్తు లు నిర్వహిస్తున్న క్రమంలో అక్కడ ప్రమాదవశాత్తు పాము కాటుకు గురైనారు. ప్రక్కనే ఉన్న రైతులు గమనించి వెంటనే వైద్య చికిత్స కొరకు పట్టణ కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలి ంచారు. అక్కడ వైద్య చికిత్స పొందిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలో ఓ ప్రైవేట్ హాస్పటల్ కు తరలించి చికిత్స అందిం స్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షులు ధర్నాసి బాలరాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె ఆసిం షరీఫ్ హాస్పటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకొని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రేషన్ బియ్యం అమ్మితే కఠిన చర్యలు



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- రేషన్ డీలర్లు బియ్యాన్ని వినియోగ దారులకు కాకుండా ఇతరులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పీవీ రామకృష్ణ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం లో రేషన్ డీలర్లు తో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన బియ్యాన్ని ఎవరైనా ఇతరులకు అమ్మినా, కొనుగోలు చేస్తే జైలుకు పంపడం ఖాయమని అన్నారు.అలాగే వినియోగదారులు ఎవరికైనా రేషన్ బియ్యం అమ్మినట్లు తెలిస్తే కార్డు రద్దు చేయడం తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామం లో ఎవరైనా రేషన్ బియ్యం కొనుగోలు చేయుటకు మీ గ్రామాలకు వస్తే సమాచారం అందించాలని తెలిపారు. తెలియ జేసిన వారి వివరాలు ఎవరికీ తెలియనీయమని అన్నారు. తెలంగాణ లో ప్రజా పంపిణీ వ్యవస్థ అన్ని వర్గాల ప్రజలకు అందించడమే ప్రభుత్వం లక్ష్యం అని ఈ విషయమై ప్రజలు, రేషన్ డీలర్లు, వినియోగదారులు సహకరించగలరని కోరారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య లహరి సీనియర్ డీలర్లు దంతాల బాలరాజు రాయల ప్రసాద్ ఎడ్ల ముత్తయ్య పప్పుల సుందర్రావు కొప్పుల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో కిరణ్ జన్మదిన వేడుకలు..



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ కి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో యువజన విభాగం ఉపాధ్యక్షుడు మాటేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కిరణ్ ని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేశారు..ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్ , సాయి కళ్యాణ్, వి యూకే ప్రాన్స్ ఉపేందర్, నజీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఇచ్చే విందులను వ్యతిరేకిస్తున్నాం....

### -సిఐటియు నాయకులు వల్లూరి వెంకటరత్నం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి వ్యాప్తంగా సింగరేణి నిధులతో సింగరేణి కార్మికులకు యాజమాన్యం ఇవ్వాలి అనుకుంటున్న విందులను వ్యతిరేకిస్తున్నామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులు ద్వారా సింగరేణి యాజమాన్యం విందులను ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించి అన్ని ఏరియా జనరల్ మేనేజర్లకు ఆదేశాలు జారీ చేశారు. అందుకు సంబంధించిన సుమారు ఒక కోటి రూపాయలు వెచ్చిస్తున్నట్లు సర్కులర్ విడుదల అయిందని పేర్కొన్నారు. దీనికి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు వ్యతిరేకించాల్సిపోయి విందులలో పెద్ద పీట వేయడంతో నోరు మెదపకుండా వుంటాయని దీనిని సిఐటియుగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సింగరేణి సొమ్ముతో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని చూస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి అప్పుడు సింగరేణి కార్మికులకు విందు ఏర్పాటు చేయాలని ఆ విందులో స్థానిక శాసనసభ్యులు మంత్రులు ముఖ్యమంత్రులు కూడా సహపంక్తి భోజనాలకు రావచ్చని అప్పుడు కార్మిక వర్గం మనస్ఫూర్తిగా వారిని ఆహ్వానిస్తుందన్నారు. ఇప్పటికే లాభాలు బోనస్ చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం చాలా ఇబ్బందులు పడిందని ఇప్పటికైనా యాజమాన్యం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి బకాయిలు వసూలు చేయాలని అప్పుడే సింగరేణి మనుగడ కొన సాగిస్తుందని లేనట్లయితే ఇలాంటి విందులతో తప్పుడు నిర్ణయాలతో తెలంగాణకే వెన్నెముక దక్షిణాది పరిశ్రమల ఆయువుపట్టు ఐన సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని యాజమాన్యం గ్రహించాలన్నారు.

# డిఎస్సిలో టాప్ 10 స్థానంలో నిలిచిన చింతాల పుల్లరావు

### - అభినందించిన సొసైటి చైర్మన్ మండె

సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ప్రభుత్వ ఉద్యోగుల జాతితాలో టాప్10లో స్థానం సాంపాదించిన చింతాల పుల్లరావును సొసైటి చైర్మన్ మండె వీర హనుమంతరావు అభినందించారు. స్థానిక నాయకులగూడెం గ్రామ వాస్తవులు డాక్టర్ చింతాల నారాయణ కుమారుడు చింతాల పుల్లారావు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ఫలితాలలో టాప్ 10 లో స్థానం సంపాదించి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా హైద్రాబాద్‌లో నియమాక ప్రత్రాలు అందుకున్న సందర్భంగా సొసైటి చైర్మన్ అభిన ందనలు తెలిపారు. చింతాల పుల్లా రావు నాయకులగూడెం ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు చదివి, 6 నుండి 10 వ తరగతి వరకు సుజాతనగర్‌లోని జెడ్‌పి పాఠశాలలో చదివి, ఇంటర్ ప్రభుత్వ కాలేజిలో అలాగే డిగ్రీ శ్రీ రాంచంద్ర ప్రభుత్వ కాలేజిలో చదివి తదుపరి బిఈడి పాల్వంచలో చేసి, ఎంఎస్సి మహబూబాద్ లో చేసినారు అని, పుల్లారావు సుజాతనగర్ లో ఒక ప్రవేటు టీచర్‌గా పనిచేస్తూ, సుజాతనగర్, జులురుపాడు మండలాలోని ఎంతో మంది



విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులగా, ప్రయోజకులుగా తీర్చిదిద్దినారని, అట్టి పుల్లారావు నేడు రాష్ట్రస్థాయిలో డిఎస్సిలో టాప్10 లో స్థానం సాంపాదించి, ప్రభుత్వం ఉద్యోగం పొందటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఈ నెల 20న జరిగే టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయండి

### - ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, యాకోబ్ షావలి




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగు టియుసిఐలోకి, ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, యాకోబ్ షావలిలు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐలో ఐఎఫ్టియుని విలీనం చేసి కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్న తరుణంలోఈదాడిని ఎదుర్కొనేందుకు దేశంలో ఒక బలమైనటువంటి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, కార్మిక హక్కుల కోసం బలమైనటువంటి ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండగా నిలవాలన్నారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానందుతున్న తరుణంలో కార్మిక వర్గానికి కనీస సౌకర్యాలు జీతభత్యాలు పెంచలేని ఈ ప్రభుత్వాలపై ఉద్యమించడానికి సరైన మార్గం ఎంచుకొని ఉద్యమాలు నిర్వహించడానికి టి యు సి ఐ లో ఐఎఫ్టియు విలీనం ద్వారా కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడుకోవడానికి దోదపడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలు చేసే ఈ లేబర్‌కోడ్‌ను అమలు చేయకుండా దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టియుసిఐలోకి ఐఎఫ్‌టియు విలీనమన్నారు. ఈ విలీన సభకు జిల్లాలో ఉన్న సంఘటిత అసంఘటిత రంగ కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, కోశాధికారి పెద్ద బోయిన సతీష్, పాయం వెంకన్న, నిమ్మల రాంబాబు, ఎం.రాజశేఖర్, చంద్రశేఖర్, సుందర్, వేల్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల భక్త బృందానికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ 2024



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మహా పాదయాత్ర ద్వారా తక్కువ సమయంలో 19 రోజుల్లో భద్రాద్రి రామన్న సన్నిధి నుండి ఏడుకొండల వెంకన్న స్వామి సన్నిధికి చేరుకున్న త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల భక్త బృందానికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ 2024 లో చోటు దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల వాసులకు ఈ రికార్డ్ దక్కడం ఈ యొక్క మహా పాదయాత్ర సంకల్ప కారకులు త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. మహా పాదయాత్ర ద్వారా తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకన్నస్వామి దర్శన భాగ్యం తమ అదృష్టంగా భావిస్తూ వారికి ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు.

## పండగ ముందు విషాదం

### -పూల కోసం వెళ్లి చెరువులో పడి ఐలయ్య మృతి.



అశ్వాపురం, సూర్య మేజర్‌న్యూస్)– మండలపరిధిలోని జగ్గారం గ్రామంలో బతుకమ్మ పండగ ముందు రోజు గ్రామంలో విషాదం అలుముకుంది. అదే గ్రామానికి చెందిన సున్న ఐలయ్య (38) సురక్ష బస్టాండ్ లో హమాలీగా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన స్వగ్రామానికి వచ్చి పూల కోసం ఉర చెరువులో దిగి పూలు కోసే సమయంలో ప్రమాదవశాత్తు ఊబిలో కూడుకుపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తాటి సూరిబాబు పార్థివదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా.. తాటి



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని తాటి సుబ్బన్నగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆదివాసీ నాయకుడు తాటి సూరిబాబు పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఓదార్చి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్రమంలోనే వారు మాట్లాడుతూ ఆదివాసి సంఘం బలోపేతానికి తాటి సూరిబాబు చేసిన పలు కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఆదివాసీ నాయకులను ఏకతాటిపై నడపడంలో ఆయన వంతు చేసిన కృషి మరువలేనిది అన్నారు అందరికీ ఆత్మీయుడుగా సూరిబాబు పేరు చిరస్థాయిగా మిగిలిపోతుందన్నారు. నివాళు లర్పించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం, మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు అభిమానులు, తాటి వెంకటేశ్వర్లు అభిమానులు, ఉన్నారు.

## తెలంగాణ సంస్కృతిని ప్రతి ఒక్కరు కాపాడుకుందాం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

### - బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలతో కలిసి ఆడి పాడిన ఎమ్మెల్యే
### - ఎమ్మెల్యే రాకతో హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు
### - ఆంజనేయస్వామి దేవాలయ షెడ్యూను ప్రారంభించిన ఎమ్మెల్యే





చండ్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు పండుగలను ప్రతి ఒక్కరు కాపాడుకుందాం అని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం చండ్రుగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలకు కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. మహిళలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రాకను స్వాగతిస్తూ డప్పు వాయిద్యాలతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మహిళలు శాలవాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ... తెలంగాణ సంప్రదాయాలకు, సంస్కృతికి పెట్టింది పేరు అన్నారు. రాష్ట్రంలోని అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగను అన్ని గ్రామాల్లో మహిళలు కన్నులు పండుగ నిర్వహిస్తున్నారని. ఈ పండుగ కులమతాలకతీతంగా ప్రజలందరూ పాల్గొనటం శుభసూచికమన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ దేశాలకే ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా అన్ని పండుగలు సంప్రదాయాలను సంస్కృతులను తూచ తప్పకుండా కాపాడుకుందాం అని అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉత్తరపొంటు కాలనీలోని ఆంజనేయ స్వామి విగ్రహానికి అంకిరెడ్డి కృష్ణారెడ్డి సొంత ఖర్చులతో నిర్మించిన షెడ్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, కిరణ్ రెడ్డి, సంక శంకర్, మెకానిక్ చారి, వేముల కోటి, నన్నక వెంకటేశ్వర్లు, కళ్యాణపు శంకర్, మాజీ సర్పంచ్ రుక్మిణి, ఉప సర్పంచ్ బాబురావు, నిమ్మగడ్డ శీను, బొర్రా సురేష్, బుంగ శీను, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం



ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)– దసరా పండుగను పురస్కరించుకుని కాంగ్రెస్ యువజన కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం స్థానిక వైద్యాధికారి అర్వపల్లి రేవంత్ కాంగ్రెస్ కో ప్రచార కమిటీ కో కన్వీనర్ వాసం శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహార్ ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడారంగంలో రాణించేందుకు వారి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఈ టోర్నమెంట్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం మెగా క్రికెట్ టోర్నీ నిర్వాహక కమిటీ మహమ్మద్ అఫ్రోజ్, పాయం సంతోష్, సమీర్,సాయి మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం నలభై జట్లు పోటీ పడుతున్నాయని, గెలుపొందిన మొదటి జట్టుకు రూ 20 వేలు, ద్వితీయ బహుమతి రూ 12 వేలు నగదు బహుమతితో పాటు షీల్డ్ ను అలాగే రెండవ జట్టు కు రూ 12 వేలతో పాటు షీల్డ్ ను అందించనున్నామని తెలిపారు. బహుమతి ప్రధానోత్సవానికి పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతి ప్రధానం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తులం ముత్తిలింగం, నులకతాటి శ్రీను,పాయం సూరయ్య బూరుగడ్డ నాగేష్, బూరుగడ్డ వెంకటేష్, సంకా కిరణ్, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## లేళ్ల వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దొండపాటి వాసు

### -శాలువా కప్పి,పూల బొకే అందజేత
### -టపాసులు కాల్చి అభిమానాన్ని చాటుకున్న యువకులు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు)శుభాకాంక్షలు తెలిపారు. నవోదయ ఏజెన్సీస్ కాంప్లెక్స్ వద్ద వెంకటరెడ్డి ని కలిసి పూలబొకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల యువకులు బాణాసంచా, టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. జూలూరుపాడు మండల పరిసర మండలాల ప్రజలకు సూపరిచితులు, అత్యంత ప్రజల ఆదరణ కలిగిన దొండపాటి శ్రీనివాసరావు(వాసు)ఆధ్వర్యంలో తమ అభిమాన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి ని సన్మానించుకోవడం తమకు సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదనరావు, వేల్పుల నరసింహారావు, నర్విసేని పుల్లారావు,తోట శ్రీను,బోడా భాస్కర్, బీమారావు,లక్ష్మినారాయణ, మిరియాల కిరణ్, గుగులోత్ రాంబాబు, ప్రియాంక, మాడుగుల నాగరాజు, కల్లోజీ దినేష్, బోడా బాబులల్, ఉబ్బపల్లి సంజీవరావు, రవి, గోవర్ధన్, సముద్రాల పవన్, ఇసనపల్లి నాగరాజు, గుగులోత్ నరసింహ, పాతర్లపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నడక విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన ఎఫ్.ఆర్.వో సిహెచ్ ఎల్లయ్య

**– 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం**
**– ఎఫ్.ఆర్.వో ను ప్రత్యేకంగా అభినందించిన ఉన్నతాధికారులు**





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రస్థాయిలో జరిగిన 25 కిలోమీటర్ల నడక విభాగంలో చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య తృతీయ స్థానంలో 400 మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. చక్కటి ప్రతిభను కనబరిచిన రేంజర్‌కు తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ పీసీసీఎఫ్ రాకేష్ మోహన్ డోబ్రియాల్ ప్రశంసా పత్రం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రేంజర్ ఎల్లయ్య మాట్లాడుతూ హైదరాబాదులోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో 7, 8 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్లో పాల్గొనడం జరిగిందన్నారు. మొదట 400 మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ స్థానం, 25 కిలోమీటర్ల నడక విభాగంలో తృతీయ స్థానం సాధించడం జరిగిందన్నారు.ఈ రెండు అవార్డులను ఫారెస్ట్ పీసీసీఎఫ్ డోబ్రియాల్ చేతులు మీదుగా అందుకోవడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లా డుతూ ఆరుపదుల వయసులో కూడా రేంజర్ ఎల్లయ్య నడక మార్గంలో చక్కటి ప్రతిభను చూపించడమే కాకుండా నేటి యువ ఫారెస్ట్ అధికారులకు కూడా ఇతను ఒక స్ఫూర్తిదా యమన్నారు. రాష్ట్రస్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచిన రేంజర్‌ను జిల్లా ఫారెస్ట్ అధికారులతో పాటు, మండల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రత్యేకంగా అభినందించారు.

# నాడు..నేడు సిపిఐ అడ్డా రామవరం

**– సేవలందించే పార్టీలకే ప్రజాదరణ**
**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
**– వన్నందాసుగడ్డలో సిపిఐలో చేరిన నాయకులు**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** నాటి నుంచి నేటివరకు రామవరం ప్రజలు సిపిఐని ఆదరిస్తు న్నారని, వారి ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగా సిపిఐ ప్రజా సేవకు అంకితమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం ఏరియా 11వ వార్డు వన్నందాస ుగడ్డకు చెందిన బానోత్ శ్రీను, అర్జున్, బానోతు శ్రీను, అర్జున్, బానోతు సక్రు, సురేష్, రమేష్, మహేష్, భిక్కులాల్ తదితరుల నేతృత్వంలో వన్నందాస్ గడ్డలో బుధవారం జరిగిన సమావేశం సందర్భంగా సాబీర్ పాషా సమక్షంలో 20కుటుంబాలు సిపిఐలో చేరాయి. వారికీ యెర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ వారికి సేవలందించిన పార్టీలని ప్రజలు ఆదరిస్తారని, ఓట్లకోసం, సీట్లకోసం ప్రాకులాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ కాదన్నారు. పార్టీలో చేరుతున్న వ్యక్తులు ప్రజాసంఘాల భాధ్యతలు తీసుకొని తమ ప్రాంతంలోని ప్రజలకు సేవలందించాలని త్వరగా పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని నేతృత్వంలో రామవరం ప్రాంతప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్వాశ్వతంగా పరిష్కరించు కుందామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, జిల్లా నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, జనార్ధన్, గుత్తుల శీను, గుగులోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్సీరామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** బహుజన ఉద్యమ సిద్ధాంత కర్త,రాజకీయ వ్యూహకర్త, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ 18వ వర్ధంతిని స్థానిక కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహిం చారు. జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను మార్పులు సాధించిన బహుజన యోధుడు, బహుజన రాజ్యాధికార స్వాప్నికుడు కాన్షీరామ్ అని, బహుజన మహనీయులైన జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహుజీ మహారాజ్, శ్రీ నారాయణ గురు,పెరియార్ రామస్వామి నాయకర్,బాబా సాహెబ్ అంబేద్కర్ ల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్యాధికార సిద్ధాంతాన్ని రూపొందించి 14 ఏప్రిల్ 1984లో బహుజన్ సమాజ్ పార్టీ స్థాపించారని తెలిపారు. అధికారానికి దూరంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలైన బహుజనులకు ఉత్తరప్రదేశ్ లో అధికారం రుచి చూపించారని,ఆత్మగౌరవం కోసం,విముక్తి కోసం,అ సమానత్వం,అ న్యాయం,అణగారిన వర్గాలపై దాడులకు వ్యతిరేకంగా, అంటరానితనానికి వ్యతిరేకంగా,సమాజంలో సోదర భావం నింపుతూ కుల నిర్మూలన కోసం పోరాడిన మహనీయుడు కాన్సీరామ్ అని కొనియాడారు. బహుజన మహా పురుషుల చరిత్రను వారి పోరాటాలను దేశవ్యాప్తంగా సైకిల్ ర్యాలీలు నిర్వహించి చైతన్య పరిచారని, సామాజిక పరివర్తన కోసం పరితపించారని నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, జిల్లా కోశాధికారి పీక మల్లికార్జునరావు, కొత్తగూడెం, ఇల్లందు,పినపాక నియోజకవర్గ అధ్యక్షులు నాగుల రవికుమార్, అజ్మీరా వెంకన్న, సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దేవి శరన్న రాత్రి ఉత్సవ కమిటీ



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట గ్రామం రాజీవ్ గాంధీ సెంటర్ సమీపంలో శ్రీదేవి శరన్నవరాత్రి ప్రతిష్టించిన అమ్మవారు బుధవారం రోజున( 7వ రోజు) సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో భవాని మాల దారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి విగ్రహ దాతకు అన్న ప్రసాదానికి సహకరించిన దాతలకు అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పది రోజులు అమ్మవారి పూజా కార్యక్రమాల అనంతరం ఆదివారం రోజున అమ్మవారి ఊరేగింపు ఉంటుందని ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించి అమ్మవారి అనుగ్రహం పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ పెద్దలు, అన్నప్రసాద దాతలు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలో పలు గ్రామాలలో మృతి చెందిన వారి కుటుంబాలను బుధవారం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పరామర్శించారు.ఈ క్రమంలోనే తాటి సుబ్బన్న గూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన తాటి సూరిబాబు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాయుడుపేట గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన దొడ్డా శేషగిరిరావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. శ్రీరాంపురం గ్రామంలో మృతి చెందిన కంభంపాటి వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శల కార్యక్రమంలో ఎమ్మెల్యే జారేతో పాటు మండల నాయకులు చిన్నశెట్టి యుగంధర్, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్,తదితర నాయకులు ఉన్నారు.

# టేకులపల్లిలో భారీ వర్షం




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం కేంద్రంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మండుటెండ తో పాటు విపరీతమైన ఉక్క పోత తో ఉన్న వాతావరణం ఆకస్మికంగా మారిపోయింది. ఈదురుగాలి, ఉరుములు మెరుపులతో గంటకు పైగా కుండపోతగా వర్షం కురిసింది. అటు ఇల్లందు కానీ ఒక కొత్తగూడెం వైపుగాని వర్షం లేకపోవడం విశేషం.ఈ వర్షంతో పత్తిపంటకు కొంత నష్టం జరిగే అవకాశం ఉండగా ఇతర పంటలకు మంచిగా ఉపయోగపడనుంది. నవరాత్రి ఉత్సవాలకు, బతుకమ్మ సంబరాలకు వర్షంతో ఆటంకం ఏర్పడింది.

## గ్రామపంచాయతీ కార్మికులకు పండుగలోపు వేతనాలు చెల్లించాలి

**- ఐఎఫ్‌టియు నాయకులు ప్రసాద్**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- గ్రామపంచాయతీ కార్మికులకు దసరా పండుగలోపు వేతనాలు చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్‌టియు) రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. టేకులపల్లి మండలం కుంటల్ల లో బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల తో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు, అంబాసిడర్ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా వేతనాలు చెల్లించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద తొలి పండగ అయిన దసరా సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించి పండుగ పూట వారి కుటుంబాలలో పండుగ సందడిని నెలకొల్పాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించి వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోశం రాజు, ఈశ్వర్, కౌసల్య, రాధా, ఎర్రయ్య, తార్య, లింగ, కమల తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా విజయనిర్మల



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా దాసు తండా ఎంపీపీ ఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న విజయ నిర్మలను నియమించినట్లు ఆ శాఖ మండల అధ్యక్షులు గుగులోత్ మోతిలాల్ బుధవారం తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమించడంతో పిఆర్‌టియు శాఖ తరపున ఉపాధ్యాయురాలు విజయనిర్మలకు అభినందనలు తెలిపారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా చేగువేరా వర్ధంతి

ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్ )- క్యూబా విప్లవీరుడు చేగువేరా వర్ధంతి ని సిపిఎం పార్టీ నేతలు బుధవారం ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.స్థానిక దేవుల పల్లి యాకయ్య నగర్,స్టేషన్ బస్తి లలో చే గువేరా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబీ మాట్లాడుతూ క్యూబా లో అతిపిన్న వయసులో డాక్టరు గా సేవలందించవలసిన చేగువేరా విప్లవ బాట పట్టాడని, దోపిడీ, అణిచివేత,పీడన లకు వ్యతిరేకంగా గళమెత్తిన వీర యోధుడని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, వాసం రాము,దారవత్ రాందాస్, వాసం మాధవి,పూల్ కుమారి, పల్లి సుజాత,గడ్డం వెంకన్న,హసీనా,సంతోష,కమల, యాకూబ్ పాషా,కోటమ్మ, నీలరాణి,ఈశ్వర్,సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## ఇన్సూరెన్స్ రూ 30 వేలు కడితేనే ఎస్బిఐ బ్యాంకులో వ్యవసాయ రుణాలు

**-పూసుగూడెం ఎస్బిఐ బ్యాంకులో దళారులను సంప్రదిస్తేనే రైతు రుణాలు**
**-ఎస్బిఐ బ్యాంక్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి**
**-సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్**



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - ఎస్బిఐ బ్యాంకులలో రూ 30 వేలు ఇన్సూరెన్స్ కడితేనే బ్యాంకు లో కొత్త రుణం మంజూరు చేస్తామని, ఇన్సూరెన్స్ పేరుతో రాతులను దోచుకుంటున్న బ్యాంకు అధికారుల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాట్లాడారు. ఇన్సూరెన్స్ జమ చేస్తే బ్యాంక్ లో కొత్తగా వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తామని లేకపోతే వ్యవసాయ రుణాలు మంజూరు చేయమని బ్యాంకు అధికారులు హుకుం జారీ చేస్తున్నారని ఆరోపించారు. ఒక సంవత్సరం కట్టడమే కాదని అలా మూడు సంవత్సరాలు ఇన్సూరెన్స్ రూ 30 వేలు చొప్పున జమ చేయాలని, 1 సంవత్సరం జమ చేసి మరో రెండు సంవత్సరాలు జమ చేయకపోతే జమ చేసిన డబ్బులు ఇవ్వమని రైతుల నుంచి బలవంతంగా వసూళ్లకు బ్యాంకు అధికారులు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇన్సూరెన్స్ పేరుతో ఆదివాసి రైతుల దగ్గర నుండి బలవంతపుగా డబ్బులు వసూలు చేస్తున్నా బ్యాంకు అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల దగ్గర నుంచి ఇన్సూరెన్స్ పేరుతో వసూళ్లు చేసిన డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో పూసుగూడెం ఎస్బిఐ బ్యాంకు లో మేనేజర్ కి ఇష్టమైన రైతులకు రుణాలు ఇచ్చారని అర్హత కలిగిన రైతులకు డైరీ లోన్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. పూసుగూడెం ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ దళారుల ద్వారా వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు. దళారులు లేకుండా రైతులు బ్యాంకు వ్యవసాయ రుణం కోసం వెళ్తితే రుణాలు మంజూరు చేయాడం లేదంటూ చాలామంది రైతులు అనేక సార్లు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. బ్యాంకు టైమింగ్స్ పూర్తి అయిన పూసుగూడెం బ్యాంకు లో తెరిచి ఉంచుతూ బ్యాంకు లో దళారులతో నిండిపోయి ఉంటుందని బ్యాంకు టైమింగ్ రైతులకు వర్తిస్తుంది దళారులకు వర్తించదని దళారులు ఎప్పుడు బ్యాంకు కు వెళ్ళిన దళారులను బ్యాంకు డోర్లు తెరిచి ఉంటాయని ఆరోపించారు. అమాయకపు ఆదివాసి రైతులను మోసం చేస్తున్న బ్యాంకు అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు పూకంటి రవికుమార్, నిమ్మల మధు, శనగాని వినోద్, భాస్కర్, గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ని కలసిన ఉద్యమ నాయకులు వేల్పుల

**- ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని వినతి**
**- మండల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేత**



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. బుధవారం నారాయణపురం గ్రామానికి వచ్చిన మంత్రి ని కలిసి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. జూలూరుపాడు మండలంలోని నెలకొన్న పలు సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లారు. జూలూరుపాడు మండలంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సుదీర్ఘకాలం ఎన్నో త్యాగాలకు ఓర్చి,పోలీస్ కేసులను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు పోరాడిన తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సముచితమైన అవకాశాలు కల్పించాలని కోరారు.

## డిసిసిబి బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి..

**- రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించండి..**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లా సహకార బ్యాంక్ (ఖమ్మం) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ సూపర్వైజర్ సాయి సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో నాబార్డ్ ఆధ్వర్యంలో డిసిసిబి బ్యాంక్ డిజిటల్ సేవలు, వ్యవసాయ రుణాలు, డ్వాక్రా రుణాలు, గోల్డ్ లోన్ సేవల గురించి ప్రజలు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు సూపర్వైజర్ మాట్లాడుతూ డిసిసిబి బ్యాంకులో అన్ని రకాల డిజిటల్ సేవలు కొనసాగుతున్నాయని, ఫోన్ పే, గూగుల్ పే, మనీ ట్రాన్స్ఫర్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అత్యంత వేగంగా గోల్డ్ లోన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకులో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు అందుబాటులో ఉన్నాయని, 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వారు ప్రతి ఒకరు బ్యాంక్ లో ఖాతా ప్రారంభించిన వారు అర్హులన్నారు. బ్యాంకులో గతంలో తీసుకున్న ముద్ర లోన్లను సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి నాబార్డ్ కౌన్సిలర్ బాలమురళి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోగాల భారినపడుతున్నాం డంపుయార్డును తరలించండి

## - తల్లిదండ్రులు అనారోగ్యంపాలవడంతో ఆగ్రామం
## - చెత్త తరలింపు వాహనాలను అడ్డుకొని ధర్నా

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-**
రోగాలబారిన పడుతున్నాం నివాసప్రాంతాలకు సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త డంపు యార్డును తరలించాలని ఓ బాధితుడు బుధవారం చెత్త తరలింపు వాహనాలను అడ్డుకొని ధర్నాచేశాడు. బాదుతుడికి సంఘీభావంగా ఆ ప్రాంత ప్రజలు ధర్నాలో పాల్గొని గంటపాటు వాహనాలు అడ్డుకున్నారు. ఈ సందర్బంగా బాధితుడు కోట రమేష్ మాట్లాడుతూ పాతకొత్తగూడెంలో నివాస ప్రాంతాలకు అతిసమీపంలో చెత్త డంపుయార్డును మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిందని, నిత్యం వందలాది వాహనాలు పట్టణంలోని వివిధ ప్రాతాల నుంచి చెత్తను సేకరించి నివాస ప్రాతాల మీదుగా, ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా రాకపోకలు జరుపుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపాడు. వృద్ధ్యాపంలో వున్నా తన తల్లి, తండ్రి అనారోగ్యంపాలు కావడంతో వైద్యులను సంప్రదిస్తే చేదుగాలి పీల్చడం వాళ్ళ ఊపిరితిత్తుల చెడిపోతున్నాయని, మాస్కు ధరించాలని వైద్యులు సూచించారని, ఇండ్ల సమీపంలో యార్డు ఉండటం, ఇండ్ల మధ్యనుంచి వాహనాల రాకపోకలు సాగుతుండటంవల్లే తన తల్లిదండ్రులు అనారోగ్యంపాలయ్యారని తెలిపాడు. డంపు యార్డును తొలగించి పాతకొత్తగూడెం ప్రాంత ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరారు. పోలీసుశాఖ సిబ్బంది రంగప్రవేశం చేసి ఆందోళనను విరమింపచేశారు. ప్రజలు ఆందోళకు దిగడంతో ఈ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లి చేతులు దులుపుకోవండం కొసమెరుపు.

# పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగాఎల్ బాలాజీ

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



మంగళవారం హైదరాబాదులో జరిగిన పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర35వ కౌన్సిల్ సమావేశాలలో కామేపల్లి మండలం నుంచి జెడ్పి హెచ్ఎస్ కామేపల్లి పాఠశా లలో పని చేస్తున్న లకావత్ బాలాజీ నీ రాష్ట్ర కార్య దర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కామేపల్లి మండల పిఆర్టియు శాఖ అధ్యక్ష కార్యదర్శులు పి రాము లు టి వెంకన్న కామేపల్లి మండల కార్యవర్గ సభ్యులు మురళీధర్ రెడ్డి శశికళాధర్ మున్నా రవి వెంకన్న జై బా మాలిక హరి ప్రసాద్ వెంకట్ రెడ్డి కోటేశ్వరరావు తదితరులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు మరియు ఉపాధ్యాయులు. విద్యా రంగ సమస్యలు పరిష్కారానికి పాటుపడాలని సూచించారు..

# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం శాంతి



**ఖమ్మం, అక్టోబర్ -09:సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం నగరంలో బుధవారం నాడు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం బైపాస్ రోడ్డు అన్న ఎఫ్సిఐ బైపాస్ రోడ్డు ఖమ్మం లో కళ్యాణం ని ఒంగోలు శేషగిరి శర్మ లక్ష్మి . మరియు కుమారి సాయి తేజస్వి సాయి శ్రావణి పరిటాల సత్యనారాయణ శారద రాజశేఖర్ రమ్య వీళ్ళ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామరావు గార్లు విచ్చేసి అందరూ కలిసి అత్యంత వైభవంగా ఈ కళ్యాణాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు మొన్న జరిగిన వరదల ప్రజలు చాలామందిని నిరాశలయ్యారు వాళ్లందర్నీ దగ్గరుండి కాపాడిన ఘనత మీదేనని ఈ సందర్భంగా వారు తెలియజేస్తున్నారు

# అన్నీ దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

## -- అన్నదానం మహా దానం - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల
## - అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -**
అన్నీ దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అనీ, అన్నదానం మహా దానం అనీ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీ దేవీ నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా 7వ రోజు బుధవారం పాల్వంచలోని పలు మండపాల్లో అమ్మవారికి సరస్వతిదేవి అవతారంతో అలంకరించారు. ఈ సందర్భంగా మండపాలవద్ద అన్న సంతర్పణ చేశారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయం వద్ద, కేటిపిఎస్ రాధాకృష్ణ దేవాలయంలో, బొల్లోరి గూడెంలో జరిగిన అన్నదాన కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్నదానం ఏంతో పవిత్రమైనది అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై. వెంకటేశ్వర్లు, సందు ప్రభాకర్, నిర్వాహకులు మనసం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్, మల్లేష్, పాశం నాసరయ్య, ముత్యాల కోటేశ్వరరావు, కిలారి సుజాత, హర్షవర్ధన్,



వెంకట నారాయణ, సురేష్, ధనలక్ష్మి జ్యువలరీ రాము, వసుందర జ్యువలరీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు.....

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
## -రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, అక్టోబర్ -09:సూర్య మేజర్ న్యూస్**





రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.బుధవారం మంత్రి రఘునాథ పాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యట ించి అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు రూ. 14 లక్షలతో మంగ్యాతండాలో చేపట్టిన (3 ) అంతర్గత సి.సి. రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు, రూ. 14 లక్షలతో కె.వి. బంజరలో చేపట్టిన (2 ) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 29 లక్షలతో మూల గూడెంలో చేపట్టిన (4) అంతర్గత సి.సి. రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రఘునాథపాలెం మండలం వ్యాప్తంగా ఇల్లు లేని, గుడిసెలు, రేకుల షెడ్డులలో ఉంటున్న పేదల జాబితాను తీసుకోవాలని, ముందస్తుగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకోవడం జరుగుతుందని, దశల వారీగా ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు అందేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 72 అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు ఉండాలని, పెండింగ్ లేకుండా అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, కొత్త భవనాలు లేని కేంద్రాలకు ప్రతిపాదన సమర్పించాలని, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ పథకం అందుతుందని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామాలలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, నీళ్లు రోడ్డుపై నిలవకుండా డ్రైయిన్లు కూడా నిర్మిస్తున్నామని, వర్షపు నీరు నేరుగా డ్రైయిన్లకు వచ్చే విధంగా రోడ్ల నిర్మాణం పక్కాగా జరగాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వీర నారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా బహుజన బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం, అక్టోబర్ -09:సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు... వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బీ కే బజారు లో బహుజన బతుకమ్మ వేడుకలను బుధవారం కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానితులైన డాక్టర్ కూరపాటి ప్రదీప్ సతీమణి డాక్టర్ ప్రీతి , న్యూస్ రీడర్ భారతి , ప్రముఖ డాక్టర్లు కె.వి కృష్ణారావు , విజయ్ చౌహాన్ లు ఈ సందర్భంగా వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీకి పెద్ద ఎత్తున్న బహుజన బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు ప్రకటిస్తూ , అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ బద్రు నాయక్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షౌకత్ , సమితి



సలహాదారులు పుల్లూరి నాగయ్య సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ .నజీమా. జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఉపాధ్యక్షు రాళ్ల జ్యోతి, త్రివేణి , నాయకులు లలిత, విజయ, శ్రీదేవి, ఉష భవాని సుభద్ర విజయలక్ష్మి శైలజ సృజన జయమ్మ ,నాగమణి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రవీంద్ర నాయక్ , సాయి ,నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.